క్లుప్తంగా

సంతాన సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు



పిడుగురాళ్ల: పట్టణంలోని పిల్లట్ల రోడ్డులో ఉన్న నాగుల దేవస్థానంలో సంతాన సుబ్రహ్మణేశ్వర స్వామికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పెండింగ్ దరఖాస్తులు త్వరితగతిన పూర్తి చేయాలి

రెవెన్యూ డివిజనల్ అధికారి అద్దెయ్య

గురజాల : ప్రజల ద్వారా వచ్చిన అర్జీలను వెంటనే త్వరితగతిన పెండింగ్‌లో లేకుండా పరిష్కరించాలని రెవెన్యూ డివిజనల్ అధికారి కె అద్దెయ్య సూచించారు. స్థానిక రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో మంగళవారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఓటీఎస్ ద్వారా లబ్ధిదారులు పెండింగ్‌లో ఉన్న బకాయిలను చెల్లించే విధంగా ప్రజలను చైతన్య పరచాలన్నారు. అదే విధంగా మీ సేవా ద్వారా , వార్డు సచివాలయ శాఖ ద్వారా వస్తున్న అర్జీలను వెంటనే పరిష్కరించాలన్నారు. గ్రామాల్లో జరుగుతున్న రీ సర్వే గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. స్పందన ద్వారా వస్తున్న అర్జీలను వెంటనే పరిష్కరించేలా అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. ఎలక్షన్‌కు సంబందిచి ఫారం 6, 7 వంటి దరఖాస్తులపై అశ్రద్ధ చేయరాదన్నారు. కార్యక్రమంలో డీఎల్‌డీఓ గబ్రునాయక్, తహసీల్దార్‌లు, ఎంపీడీఓలు, నగర పంచాయతీ కమిషనర్‌లు తదితరులున్నారు.

ముగిసిన వాలీబాల్ పోటీలు



గురజాల : స్థానిక వీఎంఏఎస్ క్లబ్‌లో నందమూరి తారక రామారావు శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని చల్లగుండ్ల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ పోటీలు ఉత్కంఠ భరితంగా సాగాయి. గత మూడు రోజులుగా వాలీబాల్ పోటీలు ఉత్కంఠ భరితంగా జరిగాయి. మొత్తం 26 టీంలు పాల్గొన్నాయి. వాటిలో మొదటి బహుమతి గుల్లపల్లి టీం, రెండవ బహుమతి గుంటూర్ టీం, మూడవ బహుమతి భావపూరి బాపట్ల టీం, నాలుగవ బహుమతి ప్రకాశం టీం, ఐదవ బహుమతి మాచర్ల టీంలు దక్కించుకున్నాయి.విజేతలకు వైద్యులు , చల్లగుండ్ల చారిటబుల్ ట్రస్టు నిర్వహకుడు చల్లగుండ్ల శ్రీనివాస్ బహుమతులు అందించారు. కార్యక్రమంలో అక్కినపల్లి సైదులు, పలగాని చంద్రశేఖర్‌రెడ్డి, చిట్టిమాల ప్రసాద్, తోట వెంకట్రావు, జంపని లింగారావు, శ్రీరామ్ సాంబ, కోటి మరియు క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

స్వయం ఉపాధిపై మహిళలకు ఉచిత శిక్షణ

మాచర్ల: వాసవి క్లబ్ మాచర్ల చెన్నకేశవ ఆధ్వర్యంలో గ్రామీణ మహిళలకు స్వయం ఉపాధిలో ఉచిత శిక్షణను ఇవ్వనున్నట్లు అధ్యక్షుడు ఓరుగంటి చెన్నకేశవరావు అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ యూనియన్ బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ సహకారంతో గ్రామీణ మహిళలకు స్వయం ఉపాధిలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆరు రోజుల శిక్షణలో ఉచిత భోజన సదుపాయం ఉందన్నారు. ఉదయం 10గం''ల నుంచి సాయంత్రం 5గం''ల వరకు ఉంటుందన్నారు. 19సం''రాల నుంచి 44సం''రాల మధ్య వయసు గల వారు అర్హులన్నారు. మరిన్ని వివరాలకు : 9849065882ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షుడు తిరివీధి వెంకట నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి పందిరి నరసింహారావు, జోన్ చైర్మన్ మేడం నాగేశ్వరరావు, కోశాధికారి ముప్పవరపు నాగార్జున, జాయింట్ సెక్రెటరీ బచ్చు రాజ్‌కుమార్ లున్నారు.

టీబీ రోగులు పౌష్టికాహారం తీసుకోవాలి

డాక్టర్ ప్రభావతి



పిడుగురాళ్ల: టీబీ రోగులు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని డాక్టర్ కె. ప్రభావతి అన్నారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని టీబీ ఈరోగులకు పౌష్టికాహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టీబీ రోగుల బలమైన పౌష్టికాహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉండవచ్చునని ఆమె తెలియజేశారు. కార్యక్రమంలో వైద్యులు రమాదేవి, వైద్యసిబ్బంది, రోగులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు

ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి



లబ్ధిదారులకు కరపత్రాలందించి వివరిస్తున్న, పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

మాచర్ల: రాష్ట్రంలో ప్రతి పేదవానికి ప్రతి పథకాన్ని అందించేందుకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న కృషి మరువలేనిదని, దీనిని మరువలేదని పల్నాడు జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షులు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం వార్డు కౌన్సిలర్ బత్తుల నరసింహారావు, సచివాలయ కన్వీనర్ గోవిందరాజు, వైఎస్సార్ సీపీ వార్డు కన్వీనర్ దుర్గారావు ఆధ్వర్యంలో సాయంత్రం నుంచి రాత్రి దాకా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు, మహిళలను కలుసుకొని ప్రభుత్వ విప్ పీఆర్కే మాట్లాడారు. నాలుగు సంవత్సరాలుగా క్రమం తప్పకుండా ప్రతి సంక్షేమ పథకాలను అభివృద్ధి చేస్తూ మరోవైపు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. ఇప్పటి వరకు లక్షలాది మంది కుటుంబాలకు రూ. 2.10 కోట్లు నేరుగా వారి ఖాతాల్లో జమ చేశారన్నారు. ప్రతి ఒక్కరికీ మేలు చేయటమే సీఎం జగన్ లక్ష్యమన్నారు. దీనిని గమనించి రాబోయే రోజుల్లోనూ సీఎం జగన్‌ను సీఎం చేసేందుకు ప్రజలంతా జే జేలు పలకాలని పీఆర్కే కోరారు. వార్డులో పర్యటిస్తున్న సందర్భంలో ప్రజలు, మహిళలు హారతులిచ్చి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్‌లు తురక కిషోర్, బత్తుల ఏడుకొండలు, అబ్దుల్ జలీల్, యాదవ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కామనబోయిన కోటయ్య, గ్రీనరీ అండ్ బ్యూటీషియన్ రాష్ట్ర డైరెక్టర్ ఉప్పలపాటి జాని, రాష్ట్ర లెదర్ కార్పొరేషన్ డైరెక్టర్ బూదాల మరియమ్మ, బి నరసింహారావు, కౌన్సిలర్లు మురళీ, పోలా శ్రీను, చంద్ర కుమార్, మాచర్ల చిన ఏసోబు, మందా సంతోష్, షేక్ కరిముల్లా, మస్తాన్, సుభాని, రామిశెట్టి వెంకటేశ్వర్లు, జగన్నాధం శివయ్య, ఎం శ్రీనివాసరావు, కోటిరెడ్డి, షేక్ దస్తగిరి, కో ఆప్షన్ మెంబర్లు అనంతరావమ్మ, జే జేలు పలుకుతూ గడప గడపకు మన కార్యక్రమం నిర్వహించారు. వడ్డెర సంఘ నాయకులు పిల్లి కొండ, శ్రీనివాసరావు, మాజీ కౌన్సిలర్ వేముల కళ్యాణితో పాటు మున్సిపల్ కమీషనర్ ఈ వి రమణబాబు, స్థానిక మెప్మా ప్రాజెక్టు మిషన్ మేనేజర్ సుబ్బారావు, అంజలి తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ పీఆర్కే



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ పీఆర్కే

మాచర్ల: ఎండలు మండుతున్న వేళ నియోజక వర్గ ప్రజలకు చలివేంద్రాల ద్వారా మంచినీటిని అందించేందుకు పురపాలక సంఘం ద్వారా ప్రత్యేక చర్యలు తీసుకుని ఆయా ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని పల్నాడు జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో పురపాలక సంఘ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, కమిషనర్ ఈవి రమణబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నాలుగు చలివేంద్రాలను ప్రారంభించి ఆయన మంచినీటిని ప్రజలకు అందించి మాట్లాడారు. మండుటెండలో ఏ ఒక్కరూ ఇబ్బంది పడకూడదని చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పట్టణంలోని ఆర్టీసి బస్టాండ్ ఎదురు, ఆర్ అండ్ బి బంగ్లా వద్ద, నెహ్రూ నగర్, రింగురోడ్డు సెంటర్‌లో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ తాడి వెంకటేశ్వరరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ తురక కిషోర్, అబ్దుల్ జలీల్, బత్తుల ఏడుకొండలు, రాష్ట్ర బ్యూటిఫికేషన్, గ్రీనరీ డైరెక్టర్ ఉప్పలపాటి జాని, లెదర్‌పార్కు రాష్ట్ర డైరెక్టర్ బూదాల మరియమ్మ, ఆయా వార్డు కౌన్సిలర్లు వేల్పుల గురవయ్య, మున్నా మురళీ, కరిముల్లా, పోలా శ్రీను, షేక్ సుబాని, మందా సంతోష్, చిన ఏసోబు, కలివెల సురేష్, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కామనబోయిన కోటయ్య, కో ఆప్షన్ మెంబర్లు అనంతరావమ్మ, పార్టీ నాయకులు సీలింగ్ బాషా తదితరులున్నారు.

సాగర్ కాల్వ నుంచి మృతదేహం వెలికితీత



కారెంపూడి: సాగర్ కుడి కాల్వ నుంచి గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని మంగళవారం సాయంత్రం కారెంపూడి పోలీసులు వెలికి తీయించారు. మండలంలోని పేటసన్నెగండ్ల గ్రామ సమీపంలోని కాల్వ రోడ్డు బ్రిడ్జి సమీపంలో కాల్వలో శవం ఉందని అందిన సమాచారం మేరకు పోలీసులు శవాన్ని వెలికితీయించారు. మృతుని వయస్సు సుమారు 35 ఏళ్ల ఉంటాయని మృతదేహం గుర్తు పట్టలేని విధంగా ఉందని తెలిపారు. కాల్వకు నీటిని నిలుపుదల చేసిన నేపథ్యంలో శవం పైకి తేలుతూ కన్పించింది. దానిని పోలీసులు వెలికితీయించి పోస్టుమార్టమ్ నిమిత్తం గురజాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎస్ఐ రామాంజనేయులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుని బంధువులు కాని ఆచూకీ తెలిసిన వారు పోలీసులను సంప్రదించాలని ఎస్ఐ కోరారు.

కస్నానాయక్ మృతికి ప్రభుత్వ విప్ పీఆర్కే నివాళి

రెంటచింతల: రెంటచింతల జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కొర్రా కస్నానాయక్(56) మృతి వైఎస్సార్ సీపీకి తీరనిలోటని ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న కస్నానాయక్ మంగళవారం మృతి చెందగా ఆయన మృతదేహాన్ని ప్రభుత్వ విప్ పీఆర్కే సందర్శించి పూలమాలలు వేసి నివాళి అర్పించి మాట్లాడారు. వైఎస్సార్ సీపీ ఆవిర్భావం నుంచి పార్టీ బలోపేతానికి కస్నానాయక్ ఎంతో కృషి చేశారని కొనియాడారు. కస్నానాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించి పార్టీ అండగా ఉంటుందని ధైర్యంగా ఉండాలన్నారు.

విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

ఉప విద్యాశాఖాధికారి వెంకటేశ్వరరావు



విద్యా కానుక స్టోరేజ్ పాయింట్‌ను పరిశీలిస్తున్న ఉప విద్యాశాఖాధికారి వి.వెంకటేశ్వరరావు

రెంటచింతల: రాష్ట్రంలో ప్రతి ఒక్క విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించడంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం విద్యాభివృద్ధికి అనేక పథకాలను ప్రతిష్టత్మకంగా అమలుచేస్తూ కృషి చేస్తోందని సత్తెనపల్లి ఉప విద్యాశాఖాధికారి వి.వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం స్థానిక సెయింట్ జోసఫ్స్ ఉన్నత పాఠశాల ఆవరణలోని జగనన్న విద్యా కానుక స్టోరేజ్ పాయింట్‌ను ఆయన తనిఖీచేసి పరిశీలించి మాట్లాడారు. ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థికి జగనన్న విద్యా కానుక అందించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జగనన్న విద్యా కానుక స్టోరేజ్ పాయింట్ నుంచి ఆయా పాఠశాలలకు తీసుకుపోవాల్సిన బాధ్యత ప్రధానోపాధ్యాయులదేనన్నారు. టెస్ట్‌బుక్స్‌ను ఏఏ పాఠశాలలకు ఎన్ని పంపిణీ చేశారో పూర్తి సమాచారాన్ని రికార్డులలో ఎంఆర్‌సి సిబ్బంది నమోదు చేయాలన్నారు. జగనన్న విద్యా కానుక స్టోరేజ్ పాయింట్‌లో ఇంకా తీసుకోవాల్సిన ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. ఆయన వెంట మండల విద్యాశాఖాధికారి ఐ. వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయులు, ఎంఆర్‌సి సిబ్బంది తదితరులున్నారు.

ప్రతి ఒక్కరు దోమతెరలు వాడాలి

డాక్టర్ రమాదేవి



పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యులు ఆరోగ్య సిబ్బంది



పిన్నెల్లిలో డెంగీపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న సిబ్బంది



రెంటచింతలలో ర్యాలీ చేస్తున్న పీహెచ్‌సీ సిబ్బంది



ర్యాలీలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ ఈవి రమణబాబు, ఆయా సచివాలయ నర్సులు

పిడుగురాళ్ల: దోమలు కుట్టకుండా ప్రతి ఒక్కరు దోమ తెరలు వాడాలని డాక్టర్ రమాదేవి అన్నారు. పట్టణంలో డెంగీ నియంత్రణ దినోత్సవాన్ని పురష్కరించుకుని పట్టనంలోని సబ్ యూనిట్ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర, యూపీహెచ్‌సి పరిధిఓని సంజీవరెడ్డినగర్, మారుతీనగర్, ఎల్ఐసీ కృష్ణారావుబజారు సచివాలయ పరిధిలో ర్యాలీ నిర్వహించారు. ఈ సదర్భంగా డాక్టర్ రమాదేవి మాట్లాడుతూ దోమలత ద్వారా వచ్చు వ్యాధులు మలేరియా, డెంగీ రాకుండా ఉండాలంటే తోమ కాటునుంచి రక్షించుకోవాలన్నారు. దోమలు పుట్టకుండా చర్యలు తీసుకోవాలన్నారు. దోమ మందులన వాడాలని సూచించారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా దోమ తెరలను ఉపయోగించుకోవాలని ఆమె పూచించారు. కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ మణికంఠ, అనిల్, చంద్రహర్షి, సీహెచ్‌వో హర్షవర్ధన్, సబ్ యూనిట్ అధికారి కోడెల శ్రీనివాసులు, ఎంపీహెచ్ఎస్ జయబాబు, సాంబమూర్తి, ఆరోగ్య కార్యకర్తలు షేక్ రహీం, ఆశ కార్యకర్తలు, ఎల్‌టీ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాచవరం: విష జ్వరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండి, డెంగీ జ్వర లక్షణాలు ఉంటే వెంటనే ప్రభుత్వం అందిస్తున్న వైద్యసేవలు సద్వినియోగం చేసుకోవాలని ఆరోగ్య విస్తరణాధికారి బి.పట్టాబి అన్నారు. జాతీయ డెంగీ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని పిన్నెల్లి గ్రామంలో ఎస్సీ కాలనీలో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలియజేశారు. వీలైనంత వరకు దోమ తెరలు వాడుకుంటే దోమల వలన కలిగే విష జ్వరాల నుంచి రక్షించుకోవచ్చని సూచించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ ఎం.ప్రభాకర్, హెల్త్ అసిస్టెంట్ అబ్దుల్, ఏఎన్ఎంలు బాల నాగమ్మ, శివకుమారి, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

మాచర్ల: జాతీయ డెంగీ దినోత్సవం సందర్భంగా మంగళవారం పట్టణంలోని పలు వార్డుల్లో సచివాలయాలు జాతీయ డెంగీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఈవి రమణ బాబు మాట్లాడుతూ జాతీయ స్థాయిలో డెంగీ వ్యాధి సోకకుండ ఏ విధంగా అప్రమత్తంగా ఉండి చర్యలు తీసుకోవాలని అవగాహన కల్పించారు. ఎటువంటి పరిస్థితుల్లో దోమల విషయంలో రాజీ పడకుండా పరిశుభ్రత పాటించాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు వేల్పుల గురవయ్య, షేక్ కరిముల్లా, ఆయా వార్డు సచివాలయ ఎఎన్ఎంలు, అడ్మిన్‌లు తదితరులు పాల్గొన్నారు.

రెంటచింతల: డెంగీ లేని పౌరసమాజం కోసం పాటుపడదామని మలేరియా సబ్ యూనిట్ ఆరోగ్య పర్యవేక్షకులు చెన్నంశెట్టి అంకమ్మరావు అన్నారు. మంగళవారం జాతీయ డెంగీ దినోత్సవం సందర్భంగా ర్యాలీని పీహెచ్‌సీ సిబ్బంది, ఆరోగ్య, మలేరియ సిబ్బంది, ఆశ కార్యకర్తలో కలిసి మండల కేంద్రమైన రెంటచింతలలోని పురవీధుల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా అంకమ్మరావు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత, దోమ కాటు ద్వారా వ్యాపించే వివిధ రకాల వ్యాధుల వివరించారు. ప్రతి ఏటా ప్రభుత్వం క్రమం తప్పకుండా డెంగీ పై ప్రజల్లో అవగాహణ కల్పించేందుకు జాతీయ డెంగీ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీహెచ్ఓ పూజల నాగేశ్వరరావు, హెల్త్ సూపర్‌వైజర్‌లు ప్రసన్న, లక్ష్మి, ఆరోగ్య సిబ్బంది డి.సీతారామిరెడ్డి, షేక్ ఖాసిం, కె.ప్రమీల, మలేరియా, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతు గుర్తింపు కార్డు కలిగి ఉండాలి

క్రోసూరు: మండలంలోని బయ్యవరం, గుడిపాడు గ్రామాల్లో వ్యవసాయశాఖ, అనుబంధ శాఖల ఆధ్వర్యంలో రైతు భరోసా కేంద్రాల వద్ద రైతు అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఏఓ వేణుగోపాల్ మాట్లాడుతూ కౌలుకు సాగు చేసే ప్రతి రైతు కౌలు కార్డు కలిగి ఉండాల్సిన అవసరం ఉందన్నారు. కౌలు గుర్తింపు కార్డు ఉన్న రైతుకు కూడా వైఎస్సార్ రైతుభరోసా ఆర్థిక సహాయం రూ.13,500, ఈ క్రాప్ నమోదు, ఇన్‌పుట్ సబ్సిడీ, పంట కొనుగోలు, ఉచిత పంటబీమా, మద్దతు ధర , పంట రుణాలు, పథకాలు వర్తిస్తాయన్నారు. భూయజమాని పట్టాపుస్తకం, ఆధార్‌కార్డు, కౌలు దారుడు రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, కౌలుగుర్తింపు దరఖాస్తు పూర్తి చేసుకుని మీ గ్రామ వీఆర్వోను సంప్రదించి కౌలు గుర్తింపు కార్డు పొందవచ్చునన్నారు. అదేవిధంగా వైఎస్సార్ రైతుభరోసా అర్హత ఉన్న ప్రతి రైతు దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. కార్యక్రమంలో ఉచిత పంట బీమా గురించి రైతులకు అవగాహన కల్పించారు. రైతులకు సబ్సిడీ విత్తనాలను అందజేశారు. కార్యక్రమంలో రైతులు, రైతుభరోసా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్ పీఆర్కే ఆర్థిక సాయం



ఆర్థిక సాయాన్ని అందజేస్తున్న ప్రభుత్వ విప్ పీఆర్కే

మాచర్ల: నియోజక వర్గంలో ఏ వైఎస్సార్ సీపీ కార్యకర్తకు ఆపద వచ్చినా నేను ఆదుకుంటా.. ఇబ్బంది పడకుండా ఆయా కుటుంబాలకు చేయూతనందించేందుకు సహాయ సహకారాలందిస్తానని పల్నాడు జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షులు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని బురుజు సెంటర్ సమీపంలో ఆడికె హనుమంతరావు కొన్ని రోజులుగా అనారోగ్యానికి గురై ఇబ్బంది పడ్డారు. ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేయించుకున్నాడు. విషయాన్ని తెలుసుకున్న ప్రభుత్వ విప్ పీఆర్కే మంగళవారం మధ్యాహ్నం ఆయన కుటుంబాన్ని కలిసి తన వంతు వ్యక్తిగతంగా రూ. 50వేల సాయాన్ని అందించారు. మరింత ఆర్థిక సాయం అందించడానికి తాను సహకరిస్తానని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని చెప్పి హనుమంతు రావును ఓదార్చి నగదును అందజేశారు. పీఆర్కే వెంట మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కామనబోయిన కోటయ్య, ఆయా వార్డు కౌన్సిలర్లు ఎం శ్రీనివాసరావు, మున్నా మురళీ, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

పచ్చిరొట్ట ఎరువులతో భూసారాన్ని పెంచుకోవచ్చు



మాట్లాడుతున్న ఏడీఏ కృష్ణదేవరాయులు

పిడుగురాళ్లరూరల్: రైతులు పచ్చిరొట్టె ఎరువులు వాడాలని, దీని ద్వారా భూమికి సారం పెరుగుతుందని పిడుగురాళ్ల సబ్ డివిజన్ సహాయ సంచాలకులు డి. కృష్ణదేవరాయలు అన్నారు. మండలంలోని వీరాపురం గ్రామంలో రైతు భరోసా కేంద్రంలో సర్వసాగుకు సమయం అనే కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు రసాయన ఎరువులతోపాటు జీవ ఎరువులను కూడా ఉపయోగించాలని అన్నారు. అవసరమైన ఎరువులు, విత్తనాలు రైతు భరోసా కేంద్రం ద్వారా పొందాలని సూచించారు. రైతు భరోసా కేంద్రంలో నాణ్యమైన విత్తనాలు, ఎరువులు లభిస్తాయని తెలిపారు. పచ్చిరొట్ట విత్తనాలైన జీలుగు, పిల్లి పెసర రాయితీపై రైతులకు అందిస్తున్నామన్నారు. పచ్చిరొట్టె ఎరువులు వాడి భూసారాన్ని పరిరక్షించుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి ఎం. శ్రీనివాసరెడ్డి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

20న బీసీ డే



పిడుగురాళ్ల వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మాట్లాడుతున్న బీసీ నాయకులు

పిడుగురాళ్ల: మే 20న బీసీ డేగా గురజాల నియోజకవర్గంలోని బీసీలందరు తీర్మానించినట్లు బీసీ నాయకులు వైఎస్సార్ సీపీ రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కుందుర్తి గురవాచారి తెలిపారు. పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. కుందుర్తి గురవాచారి, పిడుగురాళ్ల మార్కెట్ యార్డు చైర్మన కొమెర వెంకటేశ్వర్లు , మాచవరం జెడ్పీటీసీ జువ్వెన బోయిన శివాయాదవ్, వైఎస్సార్ సీపీ గురజాల మండల కన్వీనర్ సిద్దాడపు గాంధిలు మాట్లాడుతూ ఉమ్మడి తెలుగు దివంగత ముఖ్యమంత్రి, గవర్నర్ కాసు బ్రహ్మానందరెడ్డి బీసీ రిజర్వేషన్ సాధించి 92 కులాలకు బీసీ రిజర్వేషన్ కల్పించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం కాసు బ్రహ్మానందరెడ్డి మొట్టమొదటిగా 1966లో బీసీ రిజర్వేషన్ జీఓను ఏర్పాటు చేశారు. 1968లో ఆధారాలు లేవని అప్పటి హైకోర్టు జీవోను కొట్టివేసింది. అయితే అప్పటి ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించడంతో సుప్రీం కోర్టు కూడా హైకోర్టు తీర్పునే ఏకీభవించింది. అయినప్పటికి కాసు బ్రహ్మానందరెడ్డి పట్టువిడవని విక్రమార్కుడిలా బీసీ రిజర్వేషన్ కోసం 1970 జూన్‌లో కమిటీని ఏర్పాటు చేసి రెండు నెలల్లో అసెంబ్లీల్లో బిల్లు పెట్టి తీర్మానించడంతో బీసీ రిజర్వేషన్ సాధించారు. ఈ బీసీ రిజర్వేషన్ ద్వారా 92 వెనుక బడిన తరగతి వారు విద్య, ఉద్యోగాలలో రిజర్వేషన్‌లు పొంది నేడు ఆర్థికంగా ఎదుగుతున్నారన్నారు. వెనుక బడిన తరగతుల వారి అభివృద్ధి కోసం పోరాడి బీసీ రిజర్వేషన్ సాధించిన కాసు బ్రహ్మానందరెడ్డి మే 20న వర్ధంతి కార్యక్రమం సందర్భంగా గురజాల నియోజకవర్గంలోని బీసీ నాయకులంతా కలిసి బీసీ డేగా తీర్మానించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు కందులూరి శివయ్య, కౌన్సిలర్ కొక్కెర శ్రీను, కో ఆప్షన్ సభ్యులు శెట్టుపల్లి పూర్ణ, బీసీ నాయకులు మద్దు ప్రసాద్, అద్దంకి శ్రీనివాసరావు, యెనుముల వెంకటేశ్వర్లు, చల్లా కాశీబాబు, తురకా ముక్కంటి, దేవళ్ల వీరాస్వామి, నాగరాజు, హనుమంతరావు పలువురు బీసీ నాయకులు పాల్గొన్నారు.

పర్యావరణంపై ప్రజలకు అవగాహన



బస్టాండ్ సెంటర్‌లో ప్రతిజ్ఞ చేస్తున్న అటవీశాఖాధికారులు, ప్రజలు

మాచర్ల: పర్యావరణ పరిరక్షణలో భాగంగా పరిశుభ్రతను పాటించి ప్రతి ఒక్కరూ ఎవరికీ ఇబ్బంది లేకుండా పర్యావరణాన్ని కాపాడాలని మాచర్ల అటవీ శాఖ సెక్షన్ ఆఫీసర్ బివి వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం పట్టణంలోని బస్టాండ్ సెంటర్‌లో పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అటవీ వాఖాదికారి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అటవీ ప్రాంతాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను పడవేయకుండా చూసుకోవాలన్నారు. సందర్భంగా ప్రజలతో కలిసి అటవీ శాఖాధికారులు పర్యావరణ పరిరక్షణ పై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో బీట్ ఆఫీసర్ ఎం వెంకటేశ్వరరెడ్డి, నిర్మలతో పాటు అటవీ శాఖ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ మృతి



లారీ డ్రైవర్ లక్ష్మణ రమణ

దాచేపల్లి : ఆగి ఉన్న లారీ మరో లారీని ఢీకొట్టిన ఘటన మంగళవారం తెల్లవారుజామున జరిగింది. మండలంలోని గామాలపాడు గ్రామ సమీపంలోని దాబా వద్ద జరిగిన ఈ ఘటనలో కృష్ణా జిల్లా బాపులపాడుకు చెందిన లారీ డ్రైవర్ జీ. లక్ష్మణ రమణ(35) అక్కడికక్కడే మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు లక్ష్మణ రమణ లారీ డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. తాను నడుపుతున్న లారీ మరమ్మతులకు గురికావడంతో దాబా సమీపంలో నిలిపివేశాడు. విజయవాడకు చెందిన మెకానిక్ దివాన్ జనేద్ ఆటోలో లారీ వద్దకు చేరుకున్నాడు. లారీకి మరమ్మతులు చేస్తున్న క్రమంలో వెనుక వైపు నుంచి అతివేగంతో వచ్చిన మరో లారీ ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆగి ఉన్న లారీ డ్రైవర్ లక్ష్మణ రమణను ఢీకొట్టంతో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతిచెందాడు. ఆటో డ్రైవర్ షేక్ ఖాసీంకు కూడా తీవ్ర గాయాలు కావడంతో వైద్యం కోసం గుంటూరుకు తరలించారు. మెకానిక్ దివాన్ జనేద్‌కు కూడా గాయాలు అయ్యాయి. ఘటనా స్థలాన్ని ఎస్ఐలు శివనాగరాజు, సంధ్యారాణిలు పరిశీలించారు. మృతదేహంను పోస్టమార్టం నిమిత్తం గురజాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తహసీల్దార్ కార్యాలయం ముందు ఆందోళన

దాచేపల్లి : పులిచింతల ప్రాజెక్ట్ ముంపు బాధితులు ఏలియంపేటకు చెందిన వారు తహసీల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం ఆందోళన చేపట్టారు. పులిచింతల ప్రాజెక్ట్ నిర్మాణంతో తమ భూములు, ఇళ్లు కోల్పోవడం వల్ల ప్రభుత్వం తమకు పునరావసం కింద నగర పంచాయతీ పరిధిలో కేటాయించిన స్థలాన్ని తమకు అప్పగించాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేశారు. తహసీల్దార్ తానంగి ప్రవీణ్‌కుమార్‌తో ఈ అంశంపై మాట్లాడారు. ఉన్నతాధికారుల ఆదేశాల విచారణ చేపట్టి తదుపరి చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ హామీ ఇచ్చినప్పటికి కార్యాలయం లోపలే బైఠాయించారు. ఎట్టకేలకు తహసీల్దార్ సరి చెప్పడంతో కార్యాలయాన్ని ఖాళీ చేశారు.

విచారణ అధికారిగా ఆర్డీఓ...

పులిచింతల ప్రాజెక్ట్ ముంపు గ్రామమైన ఏలియంపేట గ్రామస్తులకు కేటాయించిన స్థలంపై విచారణ అధికారిగా గురజాల ఆర్డీఓ కె. అద్దయ్యను జిల్లా కలెక్టర్ నియమించారని తహసీల్దార్ తానంగి ప్రవీణ్ కుమార్ తెలిపారు. స్థలం వివాదంపై పూర్తిస్థాయిలో ఆర్డీఓ విచారణ చేసి నివేదికను జిల్లా కలెక్టర్‌కు అందిస్తారని, కలెక్టర్ ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు.